# కర్నూలు । నంద్యాల వార్త

28 ఆగస్టు 2022 ఆదివారం పేజీలు 4


### సిపియస్ రద్దుపై ప్రభుత్వ ఉద్యోగులు లక్షలాదిగా..

# మిలియన్ మార్చ్ చేయడం చట్టరీత్య నేరం

**- ప్రభుత్వ అనుమతి లేకుండ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఉద్యోగులు నిరసనపై నోటీసులు అందచేశాం..- జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్**



**కర్నూలు,ఆగస్టు 27,ప్రభాతవార్త ప్రతినిధి :** సిపియస్ రద్దు కోరుతూ సిపియస్ ఉద్యోగస్తులు లక్షలాదిగా సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో మిలియన్ మార్చ్ చేస్తూ సిఎం కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం చట్టరీత్య నేరమని, ఈ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్దఎత్తున ఉద్యోగస్తులు పాల్గొనబోతున్నారనే సమాచారం మేరకు ఉద్యోగస్తులకు నోటీసులు అందచేశామని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులుగా ఉంటూ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండ కాండక్ట్ రూల్స్ కు వ్యతిరేకంగా ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడం ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయంపై దాడి అను ప్రకటన చేయడం చట్టరీత్య నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. చట్టరీత్య అక్రమ సమావేశంగా, వ్యూహాత్మకంగా, కుట్రపూరితంగా రాష్ట్ర అత్యున్నత పరిపాలన విభాగంలో అక్రమ ప్రవేశం చేసి ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ, అక్రమ నిర్బంధం చేయడం, ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడంవంటివి నేరపూరిత చర్యల కింద పరిగణింపబడి తదనుగుణంగా సెక్షన్ 143,452,427, 506,342,353, ఆర్/డబ్ల్యు 120(బి)ఐపిసి మరియు సెక్షన్ 3ఆఫ్ పిడిపిపి యాక్టు చట్టాల కింద తగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. కావున ఉద్యోగస్తులందరు మిలియన్ మార్చ్,సిఎం కార్యాలయం ముట్టడి కార్యక్రమాలను విరమించుకోవలసిందిగా తెలియపరచినట్లు ఎస్పీ తెలిపారు. లేనియడల తదుపరి చట్టపరంగా జరిగే చర్యలకు ఉద్యోగస్తులే భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. సదుద్దేశ్యంతో ముందు జాగ్రత్త చర్యగా సిపియస్ ఉద్యోగులకు నోటీసులు కూడ అందచేయడమైనదని ఎస్పీ తెలిపారు.

### ఉరుకుంద ఈరన్నస్వామివారి ఆలయంలో

## ఘనంగా అమావాస్య పూజలు





**కౌతాళం, ఆగస్టు27, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుందలో కొలువైన ఈరన్నస్వామివారి ఆలయంలో శనివారం అమావాస్య కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామి వారి ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు.

### విఘ్నాలు తొలగించే

# గణనాథుడు...పూజకువేళాయే





2లో



**- 31న వినాయకచవతి,**
**- ముస్తాబవుతున్న గణనాథులు,**
**- విభిన్న రూపాల్లో కళాత్మకంగా గణపతి విగ్రహాలు.**

**ఒర్వకల్లు, ఆగష్టు 27, ప్రభాతవార్త**

తొలి పూజలు అందుకునే ఆదిదేవుడు.. ఏకదంతుడు,, పార్వతితనయుడు, విఘ్నాదిపతి, విఘ్నాలు తొలగించి విజయాలనుదరిచేర్చేవాడు వినాయకుడు వాడవాడలా కొలువుదీరేందకు సిద్ధమవుతున్నాడు. ఎంతోమంది దేవుళ్ల ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టిఆదిదేవుడుగా కొలుస్తారు. ఏనుగుతల, మనిషి శరీరం కలి ఉండి ఒకేదంతం కలిగి ఉండడంచేత ఏకదంతుడుగా కీర్తింపబడుతున్నాడు. దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు. చేపట్టిన ఏ కార్యమైనా ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా సజావుగాసాగాలని గజాననుని కొలిచే భక్తులు వినాయకుని కొలువుతీర్చి చవితి వేడుకలఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఒక పండుగ, పార్వతి, పరమేశ్వరుడు కుమారుడైనా వినాయకుని పుట్టినరోజునే వినాయక చవతి జరుపుకుంటారు.

## ముగిసిన శ్రావణం..

**- ఆలయలకు పోటెత్తిన భక్తులు..**
**- నేటి నుంచి భాద్రపద మాసం ప్రారంభం..**



**కోసిగి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** శుభ ముహూర్తాల శ్రావణ మాసం నేటి అమావాస్యతో ముగిసింది..ఇక భాద్రపదం వచ్చేసింది.. గత నెల రోజులుగా జిల్లాలో వేల సంఖ్యలో పెళ్లీలు జరిగాయి.. అలాగే హిందువులంతా వరలక్ష్మి వ్రతాల్ని ఘనంగా జరుపుకున్నారు.. ఆలయాలన్నీ కిటకిటలాడిపోయాయి.. ఈ సారి శ్రావణంలో ఐదు శుక్రవారాలొచ్చాయి.. దీంతో ఆలయాల్లో వారం వారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు..చివరి వారం శనివారం అమావాస్య సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిదిలో భక్తులు భారీగా చేరుకుని శ్రావణ మాస చివరి వారమైన శనివారంను ఘనంగా పూజలు నిర్వహించారు..ముఖ్యంగా ఈ అమావాస్య తరువాత వచ్చే భాద్రపద మాసంలో చలి పెరుతుండడంతో ఇప్పటి నుంచే భక్తులు అన్ని సర్ధుకుంటున్నారు.. ఇక మహిళలు ఈ అమావాస్య రోజున ఉదయం నుండే అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదం, లక్ష్మిరూపులు, జాకెట్ ముక్కలు, కుంకుమ, పసుపు పొట్లాలను పంపిణీ చేసారు.. లక్ష్మి రావే మాఇంటికి అంటూ మహిళలు అమ్మవారిని పూజించారు.. ఈ నెల రోజుల ఖలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. అలాగే వివాహ వేదికలన్నీ కూడా జనంతో కిక్కిరిసిపో యాయి..మహామ్మారి కరోనా తరువాత రెండేళ్లలో ఈ శ్రావణ మాసం నెలల్లోనే జనసంచారం అధికంగా కనిపించిఇ.. భారీ సంఖ్యలో జరిగిన వివాహాల కారణంగా టెంట్‌హౌస్‌ల నుంచి హోటల్‌ల వరకు వ్యాపారాలు బాగానే జరిగాయి..

## టిడ్కో గృహాలు లబ్దిదారులకు అందజేయాలి - జిల్లా కలెక్టర్

**నంద్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో పూర్తి అయిన టిడ్కో గృహాలు వెంటనే లబ్దిదారులకు స్వాధీనం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శనివారం టిడ్కో గృహాల కేటాయింపులపై మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్‌మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎస్ఆర్‌బిసి కాలనీ, నందమూరినగర్‌లో పూర్తి అయిన టిడ్కో గృహాలు 4 వేలను లబ్దిదారులకు స్వాధీనం చేయాలని అధికారులను అదేశించారు. అయ్యలూరు మెట్టలో గృహాలను వెంటనే పూర్తిచేయాలని అదేశించారు. ఎస్ఆర్‌బిసి కాలనీలో 3824, నందమూరినగర్‌లో 3904, అయ్యలూరిమెట్టలో 2272 గృహాలను పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్దిదారులకు ఈ గృహాలను కేటాయించేందుకు సిద్దం చేసుకోవాలని టిడ్కో సూపరింటెండెంట్‌ను కలెక్టర్ అదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీచంద్రారెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదోనిలో భారీ చోరీ..

**- కోటిన్నర విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు అపహరణ**
**- పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు - భయాందోళనలో జ్యువెలరీ షాపుల యజమానులు**



దొంగతనం జరిగిన ప్రదేశంలో వివరాలు సేకరిస్తున్న సీఐ విక్రమ్‌సింహా

**ఆదోనిటౌన్, ఆగస్టు27, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని షరాఫ్‌బజార్‌లో శనివారం భారీ జరిగింది. స్థానిక షరాఫ్ బజార్‌లోని జబ్బర్ జ్యువెలర్స్ దుకాణంలో గుర్తు తెలియని యువకుడు ఒకరు తాళ్ళాలు తీస దుకాణంలోని ట్రెజరీలో ఉంచిన దాదాపు కోటిన్నర విలువ చేసే బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి మొత్తాన్ని దోచుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ సీఐ విక్రమసింహా, మూడో పట్టణ ఎస్ఐ పీరా, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గుర్తు తెలియని యువకుడు ముఖానికి మాస్కు ధరించి దొంగతనం చేసినట్లు సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుంది. కాగా గత నెలలో ఇదే ప్రాంతంలోని మరో దుకాణంలో దాదాపు 30 తులాల బంగారం వరకు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు. నెల వ్యవధిలోనే భారీ ఎత్తున రెండు దొంగతనాలు చోటు చేసుకోవడంతో బంగారు షాపుల వ్యాపారుల్లో భయాందోళన మొదలయ్యింది. వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో దొంగలు పోఈసులకు సవాల్ విసరుతున్నారు. పోలీసు అధికారులు స్పందించి దొంగలను పట్టుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. కాగా ఆదోని పట్టణంలో నెల రోజుల్లోనే ఐదు దొంగతనాలు చోటు చేసుకోవడంతో పోలీసులకు కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. ఎలాగైనా దొంగలను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- చోరీ కేసులు చేధించడంలో పోలీసులు విఫలం :** ఆదోని పట్టణంలో వరుస దొంగతనాలు చోటు జరిగినా పోలీసులు దొంగలను పట్టుకోవడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారిపై ఉన్న దుకాణంలోనే చోరీ జరిగినా.... రాత్రివేళల్లో పోలీసులు ఎంతమాత్రం గస్తీ చేపడుతున్నారో తెలుస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు.




షాపు ముందు గుమిగూడిన ప్రజలు

## నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తికావాలి

**- సిఎం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహార్‌రెడ్డి విసిలో అదేశాలు**



సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులు

**నంద్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ంగా చేపడుతున్న భవనాల నిర్మాణాలు డిసెంబర్ నెలాఖరుకల్లా వందశాతం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను అదేశించారు. శనివారం విజవాడలోని తన కార్యాలయం నుంచి సిఎం కార్యదర్శి సాల్మోన్ అరోక్య రాజు గ్రామీణాభివృద్ధి కమిషనర్ కోన శశిధర్‌తో కలిసి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అన్ని భవనాలు ఈఏడాది చివరి నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంకా ప్రారంభం కాని సచివాలయాలు, ఆర్బికేలు, హెల్త్‌క్లినిక్‌లు ప్రారంభించాలని అదేశించారు. జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ 1023 ప్రయార్టి భవనాల నిర్మాణాలకు సంబంధించి ఇప్పటి వరకు 679 భవనాల నిర్మాణాలు పూర్తి అయ్యాయని వివరించారు. ఇందులో 269 సచివాలయ భవనాలు, 131 రైతు భరోసా కేంద్రాలు, 82 వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ల భవనాల నిర్మాణాలు పూర్తిచేశామని వివరించారు. ఇంకా వివిధ దశల్లో ఉన్న 198 భవనాల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేసేందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లను అదేశించా మన్నారు. బెస్‌మెంట్ లెవెల్‌లో, బిలో బెస్‌మెంట్ లెవల్‌లో ఉన్న భవనాలపై పూర్తిస్థాయి దృష్టిసారించి నవంబర్ నెలాఖరునాటికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వివరించారు. విడియోకాన్ఫరెన్స్‌లో పంచాయి తీరాజ్ ఎస్ఇ రాంమోహన్, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, అర్అండ్‌బి ఇంజనీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రీడలకు కేంద్రంగా నంద్యాల

**- అంతర్జాతీయస్థాయిలో క్రీడాకారులు**
**- ఎస్పీవైరెడ్డి స్ఫూర్తితో సుజల శ్రీకాంత్‌రెడ్డిలు**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, ఆగష్టు 27, ప్రభాతవార్తః** క్రీడాకారులకు నంద్యాల కేంద్ర బిందువుగా మారిందని అంతర్జాతీయస్థాయిలో క్రీడాకారులను నంది అకాడమీ తయారుచేసిందని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం నందిపైప్స్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, నంద్యాల గ్రూప్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సుజల, డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్బంగా నంద్యాల క్రీడాకారులకు కేంద్రంగా మారిందని దివంగతనేత ఎస్పీవైరెడ్డి స్ఫూర్తితో నందిగ్రూపుల అధ్వర్యంలో ఆయన వారసులు సుజల శ్రీకాంత్‌రెడ్డిలు కొనసాగిస్తున్నారని ఎస్పీ వారిని అభినందనలు తెలిపారు. నందిపైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ద్వారా జిల్లా, రాష్ట్ర మణియూబ్ అంతర్జాతీయస్థాయి లో క్రీడలను తయారుచేసి భారతదేశంలోనే పేరు ప్రఖ్యాతులు గావించారన్నారు. చివరగా సుజల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడల నిర్వహణకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈబ్యాడ్మింటన్ అకాడమి ద్వారా జాతీయ, అంతర్జాతీయ క్రీడలను తయారుచేయడం జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని క్రీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పున్నయ్యచౌదరి, వంశీధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటి అధికారులు పివి రమణరాజు, కోచ్ వెంకట్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేషిరెడ్డి, సంజీవరెడ్డిలు పాల్గొన్నారు.

## గడప గడపకు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

**- ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్**

**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 27, ప్రభాతవార్తః** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రామనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మునపటి ప్రభుత్వం చేయని విధంగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ షైక్ నిలోఫర్, సచివాలయ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, వార్డు నాయకులు హాకిమ్, ఉస్తాద్, మహబూబ్‌వలి, మన్సూర్, నజీర్, రహంతుల్లా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 10 ఎంఇఓలకు ఇన్‌చార్జీ నియమకాలు - ఆర్జేడి ఉత్తర్వులు జారీ

**నంద్యాల విద్య, ఆగష్టు 27, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10 మంది ప్రభుత్వ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులకు ఎంఇఓలుగా ఇన్‌చార్జీ బాధ్యతలు ఇస్తు కడప అర్జేడి ఎం వెంకటకృష్ణారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఆలూరు ఎంఇఓగా ఆలూరులో పనిచేస్తున్న ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్‌ఎం కుమ్మర కోమలాదేవిని, అస్పరికి ప్రభుత్వ బాలుర పాఠశాలలో పనిచేస్తున్న మరాఠి మస్తాన్‌రావును, చిప్పగిరి ఎంఇఓగా అదోనిలోని దొడ్డిగెర స్కూల్‌లో పనిచేస్తున్న హెచ్‌ఎంను గోళ్ళ రాంప్రసాద్‌ను, దేవనకొండ ఎంఇఓగా కర్నూలు బాలికల పాఠశాల హెచ్‌ఎం రేఖాదేవిని, కోసగి ఎంఇఓగా కర్నూలు బి క్యాంపు హెచ్‌ఎం నారాయణను, కృష్ణగిరికి లొద్దిపల్లె ప్రభుత్వ హెచ్‌ఎం మందలూరి విజయభాస్కర్‌ను, కర్నూలు ఎంఇఓగా పెద్దపాడు హైస్కూల్ హెచ్‌ఎం వసంతలక్ష్మీబాయిని, పత్తికొండ ఎంఇఓగా పత్తికొండ హైస్కూల్ హెచ్‌ఎం ఉల్లిగడ్డల మస్తాన్‌వలిని, పెద్దకడుబూరు ఎంఇఓగా ఎమ్మీగనూరు పాఠశాల హెచ్‌ఎం శిరిగిరి సువర్ణల సునియాం, తుగ్గలి ఎంఇఓగా కర్నూలు ఉర్దుబాయిస్ పాఠశాల హెచ్‌ఎం సింసన్ పుస్పరాజ్‌ను నియమిస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వులు వెంటనే అమలులోకి రావాలని పేర్కొన్నారు. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క ఎంఇఓను నియమిస్తు ఉత్తర్వులు జారీచేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ నిబందనలు నీరుగారిపోయాయని ఎంఇఓ పోస్టులన్ని ప్రభుత్వ హెచ్‌ఎంలకే ఇవ్వడం బాదకరమని జడ్పీ ఉపాధ్యాయ సంఘం అరోపిస్తుంది.




## ఈసినిమా ఒక అద్భుతం

### - మాజీ ఎంపీ టిజి వెంకటేష్

**కర్నూలు విద్య, ఆగష్టు 27, ప్రభాతవార్త:** ఇటీవల నిర్మించిన తెలుగు సినిమా బుజ్జిలారా అనే సినిమాకు ముఖ్య అతిథిగా టిజి వెంకటేష్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసినిమా సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రముఖ దర్శకులు నాగేశ్వర్‌రెడ్డి, రచన మరియు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించగా గరుడవేగ అంజి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ దర్శకత్వం వహించారు. సాయి కార్తీక్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు. ఎస్ఎస్ క్రియేషన్‌కు చెందిన నాగిరెడ్డి, సంజీవరెడ్డి ఈసినిమాను నిర్మించగా రూపా జగదీష్‌లు సమర్పకులుగా వ్యవహరించారు. సునీల్, ధనరాజ్, చాందిని, తమిళ రసన్, పోసాని కృష్ణమురళీ, శ్రీకాంత్ అయ్యంగారు, సత్యకృష్ణ, వేణు, రాజరవీంద్ర, భూపాల్, ఆనంద్, టెంపరీ వంశీ, డిఎస్‌రావు వంటి నటీనటులు ఈసినిమాలు నటిస్తున్న ప్రేక్షకులకు ఎంతగానో ఆనందం ఈసినిమా కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## తూనికల యంత్రాలలకు తప్పనిసరిగా ముద్రవేయించుకోవాలి


తూనికయంత్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ అనిత

**పగిడ్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్త :** తూనికల యంత్రాలకు తప్పనిసరిగా ముంద్రవేయించుకోవాలనీ నంద్యాల జిల్లా తూనికకొలతల ఇన్‌స్పెక్టర్ అనిత అన్నారు. పగిడ్యాలలో శనివారం తూనికల కొలతల శాఖ అధ్వర్యంలో మండలంలోని 27ప్రభుత్వ చౌకదుఖాణం దారుల తూనిక యంత్రాలను సరిచూసి ముద్రవేసేకార్యక్రమము చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిత మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి తూనిక కొలతల యంత్రానికి తప్పనిసరిగా ముద్రవేయించుకోవాలన్నారు. తూనిక యంత్రాలను సరిచూసిన అనంతరం ముద్రవేసి ధ్రువపత్రం అందచేస్తామన్నారు. ముంద్రవేయించుకోకుండ యంత్రాలను వినియోగించినవారిపై కేసునమోదు చేయడం జరుగుతుందన్నారు. జరిమానా, ముద్రరుసుము రెండు వసూలు చేసి ధృవపత్రము అందజేయడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం తూనికల కొలతల యంత్రాలను వినియోగించుకోవాలనీ నంద్యాల జిల్లా తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఖాజాహుశేన్, మధుబాబు, చౌకదుఖానాల డీలర్లు పాల్గొన్నారు.

## సబ్‌జైలును సంధర్శించిన సీనియర్ సివిల్ జడ్జీ


ఖైదీల ఆహారాన్ని పరిశీలిస్తున్న జడ్జీ

**నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌జైలును శనివారం సీనియర్ సివిల్ జడ్జీ పి.రాజారామ్ సంధర్శించి ఖైదీలతో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సబ్‌జైల్లో అవగాహన సదస్సు జరిగింది. సబ్‌జైల్‌లో ఎంత కాలం నుండి ఏఏ కేసులలో ఉన్నారు, బెయిల్ రాలేదా అని కారణాలు అడిగి తెలుసుకొని జామీన్ ఇవ్వడంలేదా, జామీన్ పెట్టుకోండని సూచించి వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు ఏర్పాటు చేసిన ఆహారాన్ని, వారి గదులను జడ్జీ పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిన్‌డెంట్ మల్లయ్య పాల్గొన్నారు.

## దామగట్ల రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన ఏఓ


రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

**నందికొట్కూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామగట్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయశాఖ అధికారి బి.శ్రావణి అకస్మిక శనివారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతు రైతులు తప్పని సరిగా ఈ-క్రాప్ చేయించుకునేలా చూడాలన్నారు. మండలంలో 16,958 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేశారని, మొక్కజొన్న, పత్తి, మినుము, ఉల్లి మిరప, పంటల ఈ-క్రాప్ జరుగుతుందన్నారు. అలాగే వరి నాట్లు వేసిన పొలాలలో కూడ ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. అవసరమైన ఎరువులను ఆర్బీ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, డిఏపీ 20:20:0:13, 28:28:0రకం ఉరువుల కోసం ప్రతి పాదనలు పంపామన్నారు.

## పండ్లతోటలు పెంచుకొని రైతులు అభివృద్ధి చెందండి

**వెల్దుర్తి, ఆగస్టు27, ప్రభాతవార్త :** పండ్లతోటలు పెంచుకొని రైతులు అభివృద్ధి చెందాలని ద్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి కోరారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలోని పండ్లతోటలను పిడి శనివారం ఏపిఓ రాజునాయక్‌తో కలిసి పరిశీలించారు. పండ్లతోటలపై మొగ్గుచూపుతూ పండ్లతోటలను పెంచుతున్న రైతు లద్దుబాషను పిడి అభినందించారు. 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి, బోరు లేక బావి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రిప్ సైతం సబ్సిడీపై ఇవ్వబడుతుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కింద మంజూరయ్యే ఈ పథకాల గురించి ఉపాధిసిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్, ఇంచార్జ్ ఇసి రాజశేఖర్, టిఏ, సీనియర్ మేటీ, రైతులు పాల్గొన్నారు.



## వెల్దుర్తిలో అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

**వెల్దుర్తి, ఆగస్టు27, ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. వెల్దుర్తి పట్టణంలోని 4,6,7,10 వార్డులలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి హాజరయ్యారు. ఆమె ఏ వార్డు కెళ్లినా మహిళలు స్వాగతం పలుకుతున్నారు. తమ తోబుట్టువును ఆదరించినట్లుగా ప్రతి ఒక్క కుటుంబం ఆదరించి తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తున్నారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరుగుతూ ప్రజాసంక్షేమపథకాల కరపత్రాలను వారికి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) రాజన్న పుత్రుడిగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇది ఓర్వలేని తెదేపా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. కష్టకాలంలో సైతం సంక్షేమపథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు, అవ్వతాతలు, విద్యార్థులు సైతం జననేత జగనన్నను ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ ఫించన్ ఆసరా, రైతుభరోసా, చేయూత, చేదోడు లాంటి ఎన్నో పథకాలు సచివాలయం, వాలంటరీ వ్యవస్థతో మన దరికి చేరుతున్నాయన్నారు. రాబోవు రోజుల్లో జగనన్న నాయకత్వాన్ని బలపరచి వైకాపాకు పట్టం కట్టాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఎస్పి రామమోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, ఏఓ అక్బర్‌బాష, ఏపిఓ రాజునాయక్, ఎంఆర్ఐ అబ్దుల్‌కలాం, వైకాపా నాయకులు బుక్కాపురం శంకర్‌రెడ్డి, బ్రహ్మగుండం మాజీ ఛైర్మెన్ తేజేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, గుంటుపల్లి మహేంద్రారెడ్డి, వెంకటనాయుడు, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్, పెద్దన్న, దేవరాజ్, నాగిరెడ్డి, డేవిడ్, వెల్దుర్తి ఇఓ జేమ్స్ కృపవరం, పంచాయతీ కార్యదర్శులు రాము, శ్రీనివాసులు, విఆర్వో రామక్రిష్ణారెడ్డి, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీటీచర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


గడపగడప కార్యక్రమంలో సంక్షేమపథకాల కరపత్రాలను ఇస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో బొమ్మనరవిరెడ్డి, సర్పంచ్, జడ్పీటిసిలు

### జగనన్న గృహ సంకల్పనపై

## మండల సభలో గరం గరం


మండల సభలో ప్రసగిస్తున్న యంపిపి

**కోవెలకుంట్ల, అగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర మఖ్యమంత్రి అందరికి ఇల్లు ఇవ్వాలని కోట్లు ఖర్చు చేస్తుంటే అ శాఖ అదికారుల నిర్లక్షంతో పేదవారికి జగనన్న గృహము అందని ద్రాక్ష పండులాగా మారుతుందని మండల సభలో స్వపక్ష సభ్యులు, అరోపిస్తుండగా బిజినవేములు గ్రామంలో విద్యుత్ స్థంబాలతో ప్రమాదము పొంచి ఉందని దానిని నివారించాలని యంపిపి భీమిరెడ్డి రమాదేవి కోరారు. శనివారము ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి భీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన మండల సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఇందులో సమావేశ అజెండాను ప్రకారముగృహనిర్మాణ శాఖపై చర్చ జరుగాలని యంపిడిఓ మహమ్మద్‌దౌలా కోరగా అ శాఖ ఎఈ క్రిష్ణారెడ్డి సభ ముందు జగనన్నగృహాలపై నివేదిక సమర్పిస్తుండగా మండల కోఅప్షన్ సభ్యులు దిల్కుభాష, బిజివేముల ఉపసర్పంచు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి అభ్యంతరము వ్యక్తం చేస్తు ఎవరికి ఎన్ని ఇళ్లు ఇచ్చారు. గతంలో 2004, 2005లో గత యంపి భూమానాగిరెడ్డి ఇచ్చిన ఇళ్లకు ఇంత వరకు బిల్లు రాలేదని దిల్కుభాష అరోపించారు. నాడు ఒక్క రూపాయల పడిందని వాటిని తిరిగి బిల్లు మంజూరు చేయించాలని మా యంయల్ఎ గత సమావేశము మీకు అదేశాలు జారీ చేశారు ఏమైందని ప్రశ్నించారు. అలాగే బిల్లు ఇవ్వాలని ఎన్ని సార్లు చెప్పారు. అలాగే మీరు ఒకక్ర మండల సభ సమయంలో మాత్రమే కనిపిస్తారు మిగతా సమాయంలో కనిపించరని అరోపించారు. దీనికి స్పందించి ఎఈ నేను అఫీసులో ఉంటానని మీమీకు మీటింగుముగిసిన మితలప వస్తే అన్ని వివరిస్తానని నిర్లక్ష్యంగా సమాదానము ఇచ్చారు. ప్రతి సారి ఇలాగే చెబుతున్నారు తర్వాత మీకు కనిపించరని అగ్రహించారు. అలానంతరము మండలంలో 2175 ఇల్లు మంజూరు అయ్యాయని అవి వివిద దశల్లో ఉన్నామని చెప్పారు. అలాగేఅవాజ్ కింద 395 ఇల్లు మంజూరు అయ్యాయని చెబుతుండగా బిజినవేములు ఉపసర్పంచుభీమిరెడ్డి ప్రతాపరెడ్డి కలుగు చేసుకుని అక్కడ గతంలో జరిగిన అవతవక వల్ల పేదల ప్రజలకు ఇళ్లకు దూరమైనారని గతంలో సమావేశములు యంయల్ఎ దృష్టికి తీసకుని పోగా వాటిని తిరిగి మంజూరు చేయించాలని అదేశాలు జారీ చేశారు కాని ఇంత వరకు అక్కడికి మీరు ఏ నాడు రాలేదని నేటి వాటిని జియోటాకింగ్ చేత ఇబ్బందులు పెడు తున్నారని అన్నారు. దీనికి ఎఈ ఏదో చెప్పబోతుండగా సభ్యులందరు అగ్రహించారు. అనంతరము కోఅప్షన్ సభ్యులు ఇళ్ల నిర్మాణముపై మాట్లాడుతూ 2004, 2005లో మంజూరు అయినవాటిని గాలికి వదలి 2014లో నిలిచిన వాటిని ఎలా తెరపై తీసుకుని వస్తావని పాయంటు లేవనెత్త అ సభ్యునిపై ఈ శాఖ ఎఈ తాను ఒక అదికారిని అని మరచి ప్రతిపక్ష సభ్యులాగా దైసుకుని పోవడానికి యత్నించాడు. దీనితో అక్కడ ఉన్న యంపిడిఓ, విలేకర్లు కలుగ చేసుకోగా కాస్త శాంతించారు. ఇంతకి అయన అదికారినేనా? అనే ప్రశ్నాలు అక్కడ వెల్లువెత్తాయి. అనంతరము వ్యవసాయంపై చర్చకుగా ఎడిఎ నిరంజన్ సమాదానము ఇస్తు రైతుతు ఎకే రకమైన ఎరువులపై అదార పడకుండా అన్ని రకాలును వాడాలని చెప్పారు. అలాగే ప్రతి రైతు ఈక్రాప్ ఖచ్చితంగా చేయించాలని ఈసారి దీనికి చివరి తేది సెప్టెంబరు 7 తేదిగా నిర్ణయించారని చెప్పారు. తర్వాత రబీ అరంభము అవతుందని చెప్పారు. అలాగేప్రతిన పసల్‌భీమాకూడా ఈక్రాపే అదారమని చెప్పారు. విద్యాశాఖపై చర్చకు రాగా యంఈఓ మనోహరరెడ్డి మాట్లాడుతూ మండలంలో రెండవ విడత నాడు నేడు కింద 25 పాఠశాలు ఎంక కావడబము జరిగిందని చెప్పారు. దీని కోసం ప్రభుత్వం రూ 9.5కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. అలాగే లాగే మధ్యహ్న బోజనము నాణ్యత పాటిస్తున్నామని చెప్పారు 5 రోజుల పాటు గ్రుడ్లను అందిస్తున్నామని చెప్పారు. రెవెన్యుశాఖపై చర్చకు రాగా తహశీలుదారు పుష్పకుమారి మాట్లాడుతూ మండలానికి పేదలకు ఇల్లు ఇవ్వాడానికి ఇంకా 16ఎకరాలు కొనుగోలు చేయాల్సి ఉందని చెప్పారు. వాటిలో 800మంది లబ్దిదారుకలు స్థలాలు ఇస్తామనరి చెప్పారు. కోవెలకుంట్ల గుంజలపాడు, అమడాల, కలుగొట్లగ్రామాల్లో స్థలాలు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. అనంతరము విద్యుత్‌పై చర్చకు రాగా ఎఈ సుబ్రమణ్యము అప్పుల చిట్లాను చదువుతుండగా యంపిపి భీమిరెడ్డి రమాదేవి కలుగు చేసుకుని బిజినవేములు గ్రామంలో 8 విద్యాత్ స్థంబాలు కూలడానాకి సిద్దంగా ఉన్నాయని వీటిని అక్కడ పేను ప్రమాదము పెంచి ఉందపి వెంటనే స్థంబాలు మార్చి జరుగబోవు ప్రమాదాని నివారించాల్సి ఉందని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే దానికి బాద్యులు మీరే అవుతారని చెప్పారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల అదికారులతో పాటు సర్పంచు మదుసూదనరెడ్డి మద్దిలేటి, ఈఓలు శ్రీనివాసలు, డాక్టర్లు, పంచాయితీ సెక్రటరీలు, ఇతర నాయకలు చిక 2పల్లె ప్రసాదరెడ్డి చిన్నకొప్పెర్ల మోహన్‌రెడ్డి గుంజలపాడు రామసుబ్బారెడ్డి, లింగాల శేషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**మద్దికెర, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వెలసిన సంతాన వరదుడు శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామికి అమావాస్య సందర్భంగా శనివారం ఆలయ నిర్వాహకులు ఎస్‌వి విజయ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రమణ్యేశ్వరుడిని ప్రతే్యక పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమన్నారు. పలువురు వున్నారు.


సుబ్రమణ్యేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**రంగనాథుడికి పూజలు :** మండల పరిధిలోని పెరవలి రంగనాథస్వామి దేవాలయంలో శనివారం అమావాస్యను పురస్కరించుకుని శ్రీ రంగనాథస్వామి సమేత భూదేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారి దర్శనం కోసం పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ సాంప్రదాయబద్ధంగా స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోసిగి మండల విద్యాధికారిగా నారాయణ నియామకం..

### -కోసిగిలో విద్యావ్యవస్థ బాగుపడేనా..

**కోసిగి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఎట్టికేలకు కోసిగి మండలానికి విద్యాధికారి నియామకం జిల్లా అధికారులు చేపట్టారు.. కర్నూలు జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన కోసిగి మండలంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉంది.. అయితే ఈలాంటి ఈ ప్రాంతానికి విద్యాధికారి లేకపోవడం కేవలం ఇంచార్జీలకే పట్టాలు కట్టుతుండడంతో అక్షరాస్యత కనిపించకుండా పోయింది.. కాగా గత నాలుగేళ్లుగా ఈ మండలానికి ఇంచార్జీలే దిక్కు అయ్యారు. రెండు మండలాలలో పాటు కోసిగి మండలం కూడా ఇంచార్జ్‌గా వ్యవహరిస్తుండడంతో ఎటు న్యాయం చేయలేక విద్యాధికారులు సతమతవుతూ అగచాట్లు పడుతుండేవారు.. దీంతో ఇక ఉపాధ్యాయుల ధోరణి ఎవరి తోచిన విధంగా వారు ప్రవర్తించేవారు.. చదువులు సంకనాకిపోయేవి..దీనికి తోడు ఉపాధ్యాయులపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మండల విద్యావ్యవస్త అస్తవ్యస్తంగా తయారైనట్లు జిల్లా అధికారులే తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సీయం జగన్‌మోహన్‌రెడ్డి చదువుపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలుగా చదువు పట్ల సదుపాయాలు కల్పించే నేపథ్యంలో ఖాళీగా ఉన్న ఎంఈవోల పోస్టులను భర్తీ చేయాలని ఇందుకు అర్హత ఉన్న సీనియర్ హెచ్ఎంలకు పదోన్నతులు కల్పించడం జరిగింది.. దీంతో పదోన్నతులలో భాగంగా కర్నూలు బిక్యాంపు బాలికల ఉన్నత పాఠశాల గ్రేడ్2 ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న సిఎస్ఎల్. నారాయణను కోసిగి ఎంఈవోగా పదోన్నతి కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.. దీంతో కోసిగి విద్యాధికారిగా నారాయణ ఉత్తర్వులు అందుకున్నారు..ఇక కోసిగికి రెగ్యూలర్ ఎంఈవో వచ్చినట్లేనని విద్యాధికులు హర్షం తెలియబుచ్చుతున్నారు.. మరీ ఇప్పటి నుండైన ఈయన రాకతో కోసిగి విద్యారంగంలో ముందుకు వెళ్తుందో లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారుతుందో తెలియాల్సి ఉంది..

## ఓటమి భయంతోనే దాడులు


మాట్లాడుతున్న తిరుపాల్‌నాయుడు, వెంకట్రాముడు చౌదరి

**తుగ్గలి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లిన పెరుగుతున్న ప్రజాదరణ చూసి వైసిపి నేతల గుండెల్లో ఓటమి భయం మొదలైందని అందుకే వైసిపి నేతలు దాడులకు పాల్పడుతున్నారని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు పేర్కొన్నారు. ఇటీవల కుప్పంలో మాజీ సిఎం చంద్రబాబు పర్యటనను వైసిపికి చెందిన అల్లరిమూకలు అడ్డుకొని ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్న అన్నాక్యాంటీన్‌ను ధ్వంసం చేయడం సిగ్గుచేటని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేష్‌లతో పాటు ముఖ్యనేతల సభలు సమావేశాలలో ప్రజాధారణను చూసి ఓర్వలేక టిడిపి సభలు, సమావేశాలను టార్గెట్ చేస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడటం సమంజసం కాదని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రికే రాష్ట్రంలో రక్షణ లేకుండ పోయిందని ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే వైసిపి ప్రభుత్వానికి ఓటు హక్కుతో గట్టి గుణపాఠం చెబుతారని వారన్నారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాష్ట్రప్రజలు తెదేపాకు బ్రహ్మరథం పడతారు..!

### :- ఆలూరు మాజీ తెదేపా ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్


మాట్లాడుతున్న శివప్రసాద్

**ఆలూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టేందుకు సిద్దంగా ఉన్నారని ఆలూరు మాజీ తెదేపా ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. శనివారం ఎండి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్ల సుపరిపాలనలో రోజురోజుకు కక్ష్యసాధింపు చర్యలు పెట్రేగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో అన్నాక్యాంటీన్‌లను ధ్వంసం చేసి తెదేపా కార్యకర్తలపై పోలీసుల చేత దాడి చేయడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు చేశారని సిఐడి అధికారులు తెదేపా సోషల్ మీడియా కార్యదర్శి వెంగల్‌రావును అరెస్టు చేసి కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలకు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## సెప్టెంబరు 5వ తేదీలోపు పంటనమోదు చేసుకోవాలి



**దేవనకొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మండలంలోని ప్రతిరైతు సెప్టెంబరు 5వ తేదీలోపు పంటనమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామశివారులలోని పంటపొలాలను ఆయన పరిశీలించారు. దేవనకొండ మండలంలోని రైతులు సెప్టెంబరు 5వ తేదీలోపు మీ గ్రామాలలోని రైతుభరోసా కేంద్రాల దగ్గరకు వెళ్లి పంటనమోదు చేయించుకోవాలన్నారు. పిఎం కిసాన్ ఈకెవైసి చేయించుకుని రైతులు ఆగస్టు 31వ తేదీలోపు అందరు చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే కప్పట్రాళ్ల రైతుభరోసా కేంద్రంలో పొలంబడి కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఈనెల 31 వరకు ఎలాంటి సెలవులు ఇవ్వకూడదు - డిఇఓ

**నంద్యాల విద్య, ఆగష్టు 27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్, కెజిబివి, మోడల్‌స్కూల్ యాజమాన్యాల పరిధిలోపనిచేస్తున్న ఏ ఉపాధ్యాయులకు ఈనెల 31వ తేది వరకు ఎలాంటి సెలవులు ఇవ్వకూడదని సంబంధిత డ్రాయింగ్ అధికారులకు ఇన్‌చార్జీ జిల్లా విద్యాశాఖాధికారి ఇన్‌చార్జ్ ఎం అనురాధ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఈ అదేశాలు జారీచేశారు. ఏ ఉద్యోగికి, ఏ ఉపాధ్యాయుడు ఎలాంటి ధర్నాలు, నిరసనలు, బంద్‌లు, సమ్మెలో పాల్గొనకూడదని ఏమాత్రం నిబంధనలకు వ్యతిరేకించినా సిసిఎ రూల్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. పాఠశాలలు ఈనెల 31 వరకు ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా జరగాలని అదేశించారు.

## మహానందీశ్వరున్ని సన్నిధిలో శిల్పాకార్తీక్‌రెడ్డి పూజలు


కార్తీక్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

**మహానంది, ఆగష్టు 27, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి కుటుంబ సమేతంగా వచా్చరు. ఆలయదర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఛైర్మన్ ఉమ మహేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకారమండపంలో వేదపండితుల ఆశీర్వవచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంఓ ఆలయ ఎఇఓ మధు, జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, మండల వైసీపీ కార్యకర్త_లు పాల్గొన్నారు.

## నగరాలభివృద్ధిలో ఆంధ్రాదే అగ్రస్థానం - మేయర్


ఏఐసిఎం ఛైర్మన్‌కు నివేదిక అందజేస్తున్న మేయర్ బి వై రామయ్య

**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 27, ప్రభాతవార్త:** దేశంలో నగరాలను వేగంగా అభివృద్ధి చేస్తు_న్న రాష్ట్రాలలో ఆంధ్రాదే అగ్రస్థానమని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్ నగరంలో ఇండియాగాంధీ అగ్రికల్చరల్ యూనివర్సిటి ఎదురుగా ఉన్నా మరియట్ ప్రాంగణంలో జరుగుతున్న అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ మేయర్స్ 51వ వార్షిక సాధారణ రెండురోజుల సమావేశాల్లో మొదటి రోజు ఛైర్మన్ నవీన్ జైన్ మేయర్‌ను కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా అమలుచేస్తున్న క్లిన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)జగనన్న స్వచ్ఛ స ఒకల్పంలో భాగంగా 4,097 నూతన చెత్త వాహనాలు, దశలవారిగా ప్లాస్టిక్ నివారణ, త్రాగునీటికి ప్రతి నగరానికి ప్రత్యేక నిధులు, రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతే్యక నిధులు వంటి ఎన్నో అభివృద్ధి పనులకు సంబంధించి సమగ్ర నివేదిక ఏ ఐ సి ఎం ఛైర్మన్ నవీన్ జైన్‌కి అందజేశారు. నివేదికను పరిశీలించి అన్ని మేయర్లకు పంపిణి చేస్తామని ఛైర్మన్ అన్నారు.

## ఐటీ టెక్నాలజీలో కర్నూలును అగ్రస్థానంలో నిలపాలి -ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్


ఐటి సొల్యూషన్ కంపెనినీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్

**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 27, ప్రభాతవార్త:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో కర్నూలు నగరాన్ని అగ్రస్థానంలో నిలపాలని కర్నూలులో ఏర్పాటు చేసిన నెట్ డిజైర్ ఐటి సొల్యూషన్స్ కంపెనికి చెందిన అధినేతలు తమ శక్తివంచన లేకుండా కృషిచేయాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐటి సొల్యూషన్ కంపెనినీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ నగరం నుంచి దుబాయ్‌కి వెళ్లి అక్కడ ఐటి రంగంలో మంచి ప్రావీణ్యం చెంది తిరిగి సొంతగడ్డ అయిన కర్నూలుకు వచ్చి ఇక్కడ ఐటి సొల్యూషన్ ఏర్పానటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. మరిన్నిమెలకువలు నేర్చుకునేందుకు ఐటిలో ప్రావీణ్యం సంపాదించేందుకు మైక్రోసాఫ్ట్‌బెల్, క్యాస్ట్ బర్డ్స్ స్కై వంటి పెద్ద పెద్ద కంపెనీలతో పార్టనర్స్‌గా ఉంటూ ఇన్ఫర్మేషన్ రంగంలో ఎనో ్న మెలకువలు నేర్చుకున్నారని వారిని అభినందించారు. యువతీ యువకులు సమీకరించి వారికి ఇన ్ఫర్మేషన్ టెక్నాలజి రంగంలో మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. హార ్డ్వర్, సాఫ్ట్‌వేర్, టెలికమ్యూనికేషన్ తదితర రంగాల్లో కూడ యువతీ యువకులు మరింత ప్రతిభ కనబరిచి ప్రావీణ్యం సంపాదించాలని పిలుపునిచా్చరు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక మంత్రి


కర్ణాటక మంత్రికి మొమెంటో అందిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక వ్యవసాయశాఖ మంత్రి శోభాకరంద్లాజె శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## గజవాహనంపై చెన్నకేశవ స్వామి ఊరేగింపు



**దేవనకొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామిని గజవాహనంపై ఆలయ ఛైర్మన్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం, అమావాస్య సందర్భంగా స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. స్వామి వారికి అభిషేకా లు, ఆకుపూజ వంటి పూజలతో పాటు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దలు హనుమం తరెడ్డి, కప్పట్రాళ్ల యోగేశ్వర్‌నాయుడు, వెంక టేశ్వర్లు, మీనిగ కృష్ణ, రామానా యుడు, లక్ష్మణస్వామి, రంగస్వామి, కృష్ణ మూర్తి, జయన్న, వెంకటేశ్వర, కౌలుట్లయ్య, పూజారి విద్యాధర్, భక్తులు పాల్గొన్నారు.

## వర్షం కోసం పూజలు

**మద్దికెర, ఆగస్టు 27, ప్రభాతవార్త :** వర్షం కోసం శనివారం మండల పరిధిలోని ఎం అగ్రహారంలో బొడ్రాయికి పూజలు చేసి యువకులు దిగుడుబావి నుండి 105బిందెలతో నీరు పోసి పూజలు చేపట్టారు. గత కొద్దిరోజులుగా వర్షాలు కురవకపోవడంతో పొలాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఇలా బొడ్రాయికి నీరుపోయడం వల్ల వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో నీరు పోస్తున్నామన్నారు.


నీటిబిందెలతో యువకులు